॥ "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ॥ (14.03.2021) ॥

01. పల్లవి : కోదండ రామ కోదండ రామ ।
కోదండ రామా పాహి ॥ ॥ కోదండ ॥

02. చరణం : నీదండనాకు నీవెందుబోకు । వాదేల నీకు వలదు పరాకు ।
శ్రీరామమమ్ము చేపట్టుకొమ్ము । ఆదుకోరమ్ము ఆరోగ్యమిమ్ము ॥
॥ కోదండ ॥

03. చరణం : జయరఘువీర జగదేకశూర । భయవినివార భక్త మందార ।
మణిమయభూష మంజులభాష । రణవిజయఘోష రమణీయవేష ॥
॥ కోదండ ॥

04. చరణం : తల్లియు నీవే తండ్రివి నీవే । ధాతవు నీవే దైవము నీవే ।
సరసిజనేత్ర సౌందర్యగాత్ర । పరమ పవిత్ర భవ్య చరిత్ర ॥
॥ కోదండ ॥

05. చరణం : వందనమయ్య వాదేలనయ్య । దండనసేయ తగదు నీకయ్య ।
లాలితహాస లక్ష్మీనివాస । పాలితదాస భద్రాద్రివాస ॥
॥ కోదండ ॥

- - -